జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 14-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 395 పేజీలు: 4 వెల : రూ.7






* ఏడేళ్లుగా యువతకు సేవ * వాట్సాప్ ద్వారా విలువైన సమాచారం * వే టు సక్సెస్ లో సుమారు 6వేల మంది నిరుద్యోగులు * ప్రతి ఏడాది రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు *సంస్థ ద్వారా నిరుద్యోగులకు మెటీరియల్ పంపిణీ *దేశ, విదేశాల నుంచి సహకారం * దామోధరరావు ఆదర్శం.. యువతకు మార్గదర్శకత్వం * జాతీయ రాధాకృష్ణన్ సామాజిక పురస్కారం అందుకున్న చిడిపల్లి

## ఓ యువకుడి వినూత్న ఆలోచనే..

# వే టు సక్సెస్

**మందస, జూలై 13 (వార్త):** సమాజానికి సేవ చేయాలన్న సంకల్పం ఆ యువకుని మదిలో మెదిలింది. అందరిలా కాకుండా డిఫరెంట్‌గా ఆలోచించారు. ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో యువతకు మేలు చేయాలన్న ఆలోచనతో ఓ వాట్సాప్ గ్రూపును ప్రారంభించారు. కొద్ది రోజుల్లోనే వందల నుంచి వేల సంఖ్యకు సభ్యులు చేరుకోవడంతో గ్రూపుల సంఖ్య పెంచుతూ వస్తున్నారాయన. విలువైన సమాచారం, సూచనలు, సలహాలు, ఉద్యోగ సమాచారం, ప్రభుత్వ నోటిఫికేషన్లు ఇలా ఎన్నో సేవలు అందిస్తున్న చిడిపల్లి దామోధరరావు అందరి అభినందనలు అందుకుంటున్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవ చేస్తున్న దామోదరరావు కూడా నిరుద్యోగి కావడం విశేషం. మందస - సోంపేట మండలాలకు ఆనించి ఉన్న ఉద్దానం ప్రాంతమైన సోంపేట మండలంలోని ఎర్రముక్కాం గ్రామానికి చెందిన చిడిపల్లి దామోధరరావు వే టు సక్సెస్ ను స్థాపించి, వాట్సాప్ ద్వారా నిరుద్యోగులకు సేవ చేస్తున్నారు. దామోధరరావు చేస్తున్న సేవలపై 'జాతీయ వార్త' ప్రత్యేక కథనం.

ఎర్రముక్కాం గ్రామానికి చెందిన చిడిపల్లి దామోదరరావు ఎంఎస్సీ, ఎంఈడీ వరకు చదువుకున్నారు. ఉద్యోగం రాకపోవడంతో నిరుద్యోగిగా తాను పడుతున్న కష్టాలు ఇతరులు పడకూడదన్న లక్ష్యంతో నిరుద్యోగులకు సాయపడడానికి మంచి నిర్ణయంతో తీసుకున్నారు. దీంతో ఆయన వే టు సక్సెస్ అనే సంస్థను స్థాపించారు. అంతేకాదు.. 2018వ సంవత్సరంలో కేవలం 12మందితో ఈ గ్రూపును ప్రారంభించారు. సుమారు 8ఏళ్లుగా సేవలందిస్తున్న 'వే టు సక్సెస్' వాట్సాప్ గ్రూపులు 8కు చేరుకుని, 6వేల 500మంది నిరుద్యోగులకు సేవలను అందిస్తోంది.

ఏడేళ్ల కిందట నిరుద్యోగ యువకుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నోటిఫికేషన్లు, గ్రూప్స్, డిఎస్సి, బ్యాంకింగ్ రైల్వే వంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్‌ను అందించాలనే దృక్పథంతో వే టు సక్సెస్ గ్రూప్స్ అనే సంస్థను 250 మందితో స్థాపించారు. ప్రస్తుతం సంస్థ ద్వారా 6500 మంది నిరుద్యోగులకు వివిధ పోటీ పరీక్షల మెటీరియల్‌ను ఎప్పటికప్పుడు ఈ సంస్థ ద్వారా అందిస్తున్నారు. దామోధరరావు సేవలను ప్రముఖ రాజకీయ వేత్తలు, పలు స్వచ్ఛంద సంస్థలు గుర్తించగా ఇటీవల కాలంలో జాతీయ రాధాకృష్ణన్ సామాజిక పురస్కారం అందుకున్నారు. ఈ గ్రూపుల ద్వారా వందలాది మంది నిరుద్యోగ యువకులు ప్రస్తుతం వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఎప్పటికప్పుడు వర్తమాన విషయాలను, ప్రముఖ జాతీయ పత్రికల నోటిఫికేషన్, వివిధ కోచింగ్ సెంటర్ల మెటీరియల్స్‌ను ఈ గ్రూపు ద్వారా అందిస్తున్నారు. దామోధరరావుతో పాటు మురళి, మనోజ్, సురేష్, వాసు, మాధవరావు వంటి వివిధ స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులు కూడా ఈ సంస్థ ద్వారా పలు నోటిఫికేషన్‌లను, మెటీరియల్స్‌ను ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు. వే టు సక్సెస్ గ్రూప్స్ సేవలు కొనియాడుతూ దామోదరరావు పలు సన్మానాలు అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతో పాటు, వివిధ రాష్ట్రాలలో, దేశవిదేశాల్లో ఉన్నటువంటి నిరుద్యోగులు మరియు విద్యార్థులు ఈ గ్రూపును అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకుంటున్నారు.

వే టు సక్సెస్ సంస్థ సభ్యులు సహకారముతో ప్రతీ సంవత్సరం రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలను నిర్వహించడం, పేద విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేయడం, కొద్ది మంది నిరుపేద విద్యార్థులకు కళాశాలల ఫీజులను చెల్లించడం, ప్రతి ఏడాది మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లును అందజేయడం చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో ప్రముఖ మానసిక వైద్య నిపుణుల ద్వారా కెరియర్ కౌన్సిలింగ్ తరగతులు కూడా నిర్వహించి, విద్యార్థులకు ధైర్యాన్ని ఇస్తున్నారు.




నిరుద్యోగ యువతకు విద్యార్థులకు విలువైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలనే లక్ష్యంతో 2018లో వే టు సక్సెస్ గ్రూపును స్థాపించాను. 12మందితో ప్రారంభం కాగా 250మంది చేరుకున్న అనంతరం సంస్థ సభ్యులు గణనీయంగా పెరిగారు. ప్రస్తుతం 6500మంది నిరుద్యోగులు, విద్యార్థులు, వివిధ స్థాయిలో ఉన్నటువంటి ఉద్యోగస్తులు ఉన్నారు. చాలామంది నిరుద్యోగ యువకులు, విద్యార్థులు ఈ గ్రూపును సద్వినియోగం చేసుకుని వారి భవితకు బంగారు బాటలు వేసుకుంటున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి అధికారులు వారి పిల్లలను కూడా ఈ గ్రూపులో యాడ్ చేయమని నన్ను సంప్రదించినప్పుడు చాలా సంతోషపడుతున్నాను. ఈ సంస్థకి విలువైన సలహాలు, సూచనలు అందిస్తున్నటువంటి విద్యావేత్తలకు, సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు.

**- చిడిపల్లి దామోదరరావు, వ్యవస్థాపకుడు, వే టు సక్సెస్**



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## మాజీ మంత్రి పేర్ని నానిపై పీఎస్‌లో కేసు

**ఇచ్ఛాపురం, జూలై 13(వార్త):** మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటీవలి ఒక సమావేశంలో చీకటిలో కన్ను కొడితే పని అయిపోవాలని రెచ్చగొడుతూ చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో పట్టణ అధ్యక్షుడు పత్రి తవిటయ్య, నందిగం కోటి, ఆసి లీలా రాణి, కాళ్ళ జయదేవ్ యాదవ్, కొండ శంకర్ రెడ్డి, బత్తిన కృష్ణయ్య, శాసన శేఖర్, లింగరాజు, కృష్ణ, వెంకట్, రామారావు, ప్రసాద్, సంతోష్, గాలి పాపారావు, నందికి జానీ, దట్టి శ్రీను, గౌరీ, గిన్నీ చిన్న, ధర్మరాజు, రాజేష్, దట్టి శ్రీను, రెయ్యి జాని, వైకుంఠ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

*** టీడీపీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన**

**మందస, జూలై 13(వార్త):** పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారి సంక్షేమమే పరమావధిగా రాష్ట్రంలో కూటమి సర్కార్ పాలన సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు. పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ఆదేశానుసారం మందస మండలం బుడార్శింగి పంచాయతీ పాతకోట, బుడార్శింగి పోలింగ్ బూత్ ల పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్నా పేదలకు అందించే సంక్షేమం, విషయంలో మాత్రం వెనుకడుగు వేసేదేలేదని, బంగారు కుటుంబాలకు పథకాలు యధావిధిగా అమలు జరుగుతాయన్నారు. సబ్ ప్లాన్ నిధులు గత ప్రభుత్వం దారి మళ్ళించిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు మళ్ళీ ఇస్తుందని గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గర్వంగా చెప్పారన్నారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చిందన్నారు. విద్య, ఆరోగ్యం, మహిళా భద్రత, పారిశ్రామికీకరణ, అభివృద్ధి, సంక్షేమం, డ్రగ్స్ నియంత్రణ, అవినీతి రహిత రాష్ట్రంగా చేయడంలో కూటమి సర్కార్ ఒక ప్రణాళికతో ముందుకు వెళుతుందన్నారు. కక్ష, సాధింపులు కూటమి సర్కార్ లక్ష్యం కాదని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఏడాది పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉన్నారని భావన దుర్యోధన అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జి



దేబాసిస్ పండా, రట్టి లింగరాజు, బేసి ఈశ్వరరావు, కె.మురళి, దోలాయి ఢిల్లీ, మజ్జి గాంధారి, భగవాన్ బిస్వాల్, సంతోష్ కుమార్, మధు, గౌడ, రమ్మో, నీలాంచల్, బౌరి గౌడ తదితరులు పాల్గొన్నారు.

## సొండిపూడిలో టీడీపీ సుపరిపాలన

**మందస, జూలై 13(వార్త):** మందస మండలంలోని సొండిపూడి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇన్ చార్జి దాసరి తాతారావు ఆధ్వర్యంలో సుపరిపాలనకు ఏడాది కార్యక్రమం జరిగింది. సొండిపూడిలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి



సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. గత ఏడాదిగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం, పలాస నియోజకవర్గంలో ఎంఎల్ఏ గౌతు శిరీషా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు స్థానిక ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ చౌదరి మురళీకృష్ణ, బూత్ ఇన్ చార్జి చింతాడ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ మిస్క మోహన్, గణపతి, ఎలుముల సత్యం, మామిడి కళ్యాణ్, మద్ది సత్యం కోనారి సింహాద్రి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో సుపరిపాలన

**ఇచ్ఛాపురం, జూలై 13 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపధ్యంలో ఈ కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలు ప్రజలకు తెలుపుతూ వారి సంతృప్తి సంక్షేమ సంగతులు ప్రభుత్వానికి తెలిపేలా... నిర్దేశింపబడిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 16వ వార్డ్ ఇన్చార్జ్ నాగరాజ్ పాత్రో పర్యవేక్షణలో నిర్వహించారు. బూత్ కన్వీనర్ గౌడో రవికుమార్, వార్డ్ కమిటీ చైర్మన్ కోళ్ల శ్యాంసుందర్ లు ఆదివారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## 11వ వార్డులో ఇంటింటికి మన ప్రభుత్వం

**ఇచ్ఛాపురం, జూలై 13 (వార్త):**11వ వార్డులో గల 47, 48 బూత్‌లలో తెలుగుదేశంపార్టీ ఇంటింటికి మన ప్రభుత్వం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని విప్ డాక్టర్ బెందాళం అశోక్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించారు. యూత్ ప్రెసిడెంట్ ఆశి ధర్మరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోయిల రామారావులతో కరపత్రాలు పంపిణీ చేస్తు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాకుళంజిల్లా పార్లమెంటరీ తెలుగుమహిళా ప్రధానకార్యదర్శి, కౌన్సిలర్ ఆశి లీలారాణి పర్యవేక్షణలో చేపట్టారు.



## అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు

*** పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు**

**పలాస, జూలై13(వార్త):** అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు హెచ్చరించారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మూడో వార్డు పద్మనాపురం శనేశ్వర ఆలయం నుండి నేషనల్ హైవే వరకు 16 లక్షలతో రోడ్డు మున్సిపల సీసీ డ్రైన్ జనరల్ ఫండ్‌తో పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని చెప్పారు. అభివృద్ధి పనుల్లో రాజీ పడమని చెప్పారు. అన్ని వార్డులో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలు పాటించవలసిందిగా చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, స్థానిక నివాస కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, మున్సిపల్ కాంట్రాక్టర్ మూల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇచ్ఛాపురం, జూలై13(వార్త):** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు లు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ వారధి శంకరరావు చెప్పారు. హిస్టరీ, ఎంపిహెచ్‌డబ్ల్యూ పోస్టులకు ఈ నెల 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18న శ్రీకాకుళం బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూ

**కొత్తూరు, జూలై13(వార్త):** కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన అతిథి అధ్యాపకులతో భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గణపతి ధనంజయరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లా డీవీఈఓ (డిస్ట్రిక్ట్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్) ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరుగుతున్నాయన్నారు. హిస్టరీ/సివిక్స్-1 పోస్టు, షార్ట్ హ్యాండ్ ఫ్యాకల్టీ-1 పోస్టు సంబంధిత సబ్జెక్టులో పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్)లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలని, ఎం.కామ్‌తో పాటు షార్ట్ హ్యాండ్‌లో హయ్యర్ గ్రేడ్ లేదా లోయర్ గ్రేడ్ ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీ లోగ ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల పనివేళల్లో తమ దరఖాస్తులను సమర్పించాలి. 18వ తేదీ శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ధనుంజయరావు సూచించారు.

## ట్రిపుల్ ఐటీకి ఇంద్రజ ఎంపిక

**మెళియాపుట్టి, జూలై13(వార్త):** ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో శ్రీకాకుళంలోని ఐఐఐ క్యాంపస్లో చదివేందుకు తమ కుమార్తె రాజాన ఇంద్రజ ఎంపికైందని తండ్రి వెంకటరావు తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివిన రాజన ఇంద్రజ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 569 సాధించింది. ఇంద్రజను తల్లిదండ్రులు కుటుంబీకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నేడు బహడపల్లిలో ఎమ్మెల్యే శిరీష పర్యటన

**మందస, జూలై13(వార్త):**మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బహడపల్లిలో పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష సోమవారం పర్యటించనున్నారు. ఉదయం 10గంటలకు బహడపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మందస మండల శాఖ పిలుపునిచ్చింది.

## సంప్రదాయంగా ఉజ్జిడమ్మ, మరిడమ్మ ఉత్సవం

**మందస, జూలై13(వార్త):**మందస మండలంలోని ఉద్దాన గ్రామం రాంపురంలో ఉజ్జిడమ్మ, మరిడమ్మ అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. వీధుల్లో పూర్ణకుంభాలతో ఊరేగింపు నిర్వహించారు. రైతులు తమ ఏరువాక పనులు ప్రారంభించే ముందు ఈ సంబరంను భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తారు. సంబరం అనంతరం వరి నాట్లు వేయడం, వ్యవసాయ పనులను రైతులు ప్రారంభిస్తారు. పూర్వకాలం నుంచి వస్తున్న ఆచారాలను నేటికీ కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామకమిటీ సభ్యులు మర్ల సంతోష్, భూపతి, దున్న రామారావు, తుంబ నాథం యువత, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



# బాబు ష్యూరిటీలో మోసం గ్యారంటీ

*** ప్రజలను వంచించిన టీడీపీ**

*** 16న మందసలో ప్రత్యేక సమావేశం**

**మందస, జూలై 13(వార్త):** అధికారంలోకి రావడానికి చంద్రబాబు ప్రజలను మోసం చేశారని పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. మందస పట్టణంలో పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరావురెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ పేరిట పథకాలను అమలు చేస్తామని చెప్పి, ఘోరంగా మోసం చేసి.. అబద్ధాలు గ్యారంటీ అన్న చందాన పాలన సాగిస్తున్నారన్నారు. సుపరిపాలన పేరిట ప్రజలను వంచిస్తున్నారన్నారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాలతో ఈ నెల 16న మధ్యాహ్నం రెండు గంటలకు మందస పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ అనే కార్యక్రమం పల్లెపల్లెలో నిర్వహించి, కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. విస్తృతస్థాయిలో జరిగే ఈ సమావేశానికి పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకుల తప్పక హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, యువజన విభాగం జిల్లా కార్యదర్శి మడియా రామకృష్ణ, మండల



యువజన విభాగం అధ్యక్షుడు శానాపతి కిషోర్ కుమార్, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పితాంబరం, వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శులు సురేష్, బృందా, కార్యదర్శులు జగదీష్, కేశవరావు, నాయకులు కర్రి గోపాల్, బత్తిన లక్ష్మణ్, హరికృష్ణ, మందస సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణ్, ఎంపీటీసీ కంచి బెహర, జగదీష్, మద్దిల రామారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**శ్రీకాకుళం, జూలై 13 (వార్త):** సోంపేట మండలంలోని బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న సివిక్స్ లెక్చరర్ పోస్టుకు గెస్ట్ లెక్చరర్‌గా పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.సౌజన్య ఒక ప్రకటనలో కోరారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల15లోగా దరఖాస్తులను తమ కళాశాలలో అందజేయాలని తెలిపారు. సివిక్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకి దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం బాలురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్‌లను ఇంటర్వ్యూకి హాజరైనప్పుడు తీసుకుని హాజరుకావాలన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక



**శ్రీకాకుళం, జూలై 13(వార్త):** ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరి ష్కార వేదిక జిల్లా పరిషత్‌లో సోమవారం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చునన్నారు. అర్జీదారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చుని వివరించారు. అర్జీ దారులు ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 15న జిల్లాలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పర్యటన



**శ్రీకాకుళం, జూలై 13(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి.వి.జి. శంకరరావు ఈ నెల 15న శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో దర్శనం చేసుకుం టారు. అనంతరం శాంతినగర్‌లోని ఏపీటీడబ్ల్యూఏ పాఠ శాలను సందర్శించి గిరిజన విద్యార్థులతో ముఖాముఖీ సమావేశం నిర్వహిస్తారు. అక్కడి నుంచి మందసా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆదివాసీ ప్రజలు, రెవెన్యూ అధికారులతో జరగనున్న సమీక్షా సమా వేశంలో పాల్గొంటారు. మధ్యాహ్న భోజనానంతరం ఆయన తిరిగి శ్రీకాకుళం చేరుకుంటారు. సాయంత్రం 4:45 గంటలకు ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వెళ్లి, అన్ని కోర్సుల్లో రిజర్వేషన్ల అమలు, ఆదివాసీ విద్యార్థుల సమస్యలపై సమీక్ష నిర్వహించనున్నారు. రాత్రి విజయనగరం క్యాంప్ కార్యాలయానికి తిరిగి వెళ్లి తన పర్యటన ముగించనున్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



**ఎల్ఎన్‌పేట, జూలై 13 (వార్త):** శ్యామలాపురం గ్రామానికి చెందిన ఇప్పిలి జగదీష్ (49) పాము కాటుతో మృతి చెందారు. ఆదివారం తన కోళ్ల ఫారంలో కోళ్లకు మేత వేసేందుకు వెళ్లాడు. ఆ సమయంలో పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. స్థానికులు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించారు. జగదీష్ కుమారుడు ఇప్పిలి దుర్గా ప్రసాద్ రెండు సంవత్సరాల క్రితం విశాఖపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

## వైఎస్సార్ సీపీ నాయకుడు సింహాద్రి మృతి



**మందస, జూలై 13(వార్త):** మందస మండలంలోని బెల్లుపటియా గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొట్టి సింహాద్రి మరణించారు. బెల్లుపటియాలో పార్టీకి అంకితభావం కలిగిన వ్యక్తిగా సింహాద్రికి గుర్తింపు ఉంది. సర్పంచ్‌గా, పార్టీ అధ్యక్షునిగా, మందస పీఏసీఎస్ ఛైర్మన్‌గా పని చేసిన అగ్గున్న సూర్యారావుకు మంచి నమ్మకస్తునిగా ఉండేవారు. వ్యవసాయంపై ఎంతో మక్కువ చూపే సింహాద్రి ఆదర్శరైతుగా గుర్తింపు పొందారు. మృతునికి ఇద్దరు కుమారులు కుమారస్వామి, ప్రసాద్, కుమార్తె ఉన్నారు. సింహాద్రి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## అరసవల్లికి పోటెత్తిన భక్తులు

**అరసవల్లి, జూలై 13 (వార్త):** సూర్యనారాయణ స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. క్యూలైన్లు కిటకిటలాడాయి. టికెట్లు రూపేనా రూ.2,81,900, పూజలు, విరాళాల రూపంలో రూ.91,410, ప్రసాదాల రూపంలో రూ.2,06,375, ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ప్రసాద్ తెలిపారు.

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్




**శ్రీకాకుళం క్రైం, జూలై13 (వార్త):** నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని, గొడవలు, నేరాలకు దూరంగా ఉండాలని జిల్లా పోలీసులు ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంగా రెండవ పట్టణ పోలీసు స్టేషన్ తోపాటు జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలో సీఐలు, ఎస్ఐలు రౌడీ షీటర్లకు, నేర చరిత్ర గలవారికి, పాత నేరస్తులకు,చెడునడవడిక కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎక్కడ అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## పేదల సంక్షేమమే..
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* 15 మంది పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ
* మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**కోటబొమ్మాళి/టెక్కలి, జూలై 13 (వార్త):** పేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని అందులో భాగంగానే ఇళ్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చుకునేలా ప్రభుత్వం సాయాన్ని అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నందిగాం మండలం దిమ్మిడిజోల గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారుకు మంత్రి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు కడతామని నమ్మించి కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. పేదల కల నెరవేర్చలేక పోయారని విమర్శించారు. ఇప్పటికీ సొంతిళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టెక్కలి నియోజకవర్గ పరిధిలో అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలు గర్తించమని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతగూడు లేదనే బాధలేకుండా చేయలన్నదే తన లక్ష్యమని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, సోమేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతి పత్రాలు స్వీకరించారు. గత ప్రభుత్వం వితంతు పింఛన్లు నిలిపివేసిందని వాటిని మరలా మంజూరు చేయాలని పలువురు కోరారు. నందిగాం మండలం కొత్త అగ్రహారం పంచాయితీకి చెందిన సుమారు 100 మంది రైతులు వచ్చి తమ భూమిని గత ప్రభుత్వం భూసర్వే చేసిన తరువార అడంగల్, వన్‌బీ రావడం లేదని అంతకు ముందు వచ్చేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే టెక్కలి ఆర్డీవోకు మంత్రి ఫోన్ చేసి రైతుల సమస్యని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు.

## శివారు భూములకు నీరందిస్తాం

* నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి
* వంశధార ఎడమ కాలువ నీరు విడుదల

**జలుమూరు, జూలై 13 (వార్త):** పెద్దదూగం దగ్గర వంశధార కాలువ 24 బ్రాంచ్ ఎడమ కాలువ వద్ద సాగు నీటిని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదివారం విడుదల చేశారు. అంతకుముందు గంగమ్మకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, నరసన్నపేట, పోలాకి మండలాల్లో 37,700 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. శివారు భూములకు సాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో 2019-2024 తమ ప్రభుత్వం హయాంలో వంశధార ఎడమ కాలువ ఆధునీకరణకు 860 కోట్లు నిధులు మంజూరు చేశామని, అయితే ప్రభుత్వం మారడం తర్వాత వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అవి నిలిచిపోయాయన్నారు. కేంద్ర రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో 1200 కోట్లతో ఆధునీకరణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే శాసనసభలో తాను ప్రస్తావించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే రైతుల కూడా సహకరించి చిన్నచిన్న పనులు కూడా చేయగలిగితే శివారు భూములకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి, పర్లాం వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, కింజరాపు సత్యనారాయణ, జలుమూరు మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, చల్లవానిపేట పిఏసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామిబాబు, గుండ మన్మధరావు, పంచిరెడ్డి రామచంద్రరావు, పిరియా వెంకట్రావు, జుత్తు అప్పలనాయుడు, ధర్మాన అమ్మనాయుడు, శిమ్మ లక్ష్మణరావు , వంశధార అధికారులు, ఈఈ మురళి మోహన్, డిఈలు శిమ్మ శ్రీనివాసరావు, రామలక్ష్మి, ఏఈలు హరీష్, శ్యామలరావు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి ఆదేశాలతో రోడ్డు సమస్యకు పరిష్కారం

**సంతబొమ్మాళి, జూలై13(వార్త):** సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమం కోసం శనివారం దండుగోపాలపురం గ్రామానికి వెళ్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతబొమ్మాళి రహదారిలో గుంతలను చూసి కాన్వాయ్ ఆపి పరిశీలించారు. 24 గంటల్లో పూడ్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోర్టు వాహనాలు తిరగడంతో రోడ్డు అధ్వానంగా తయారైందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు స్పందించి సంతబొమ్మాళి రహదారిలో గుంతలను పూడ్చారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546